క్లుప్తంగా

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి



పూజల్లో పాల్గొన్న మంత్రి జగదీష్ రెడ్డి

చివ్వెంల : ప్రజలు ప్రశాంత వాతావారణంలో పండుగులు జరుపుకోవాలని మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మోదిన్‌పురం గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, సర్పంచ్ నంద్యాల జనార్దన్ రెడ్డి, ఎంపీటీసీ రేణుక తదితరులు పాల్గొన్నారు.

సామేల్‌ను గెలిపించాలి

మద్దిరాల : తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్‌ను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొబ్బిలి వెంకన్న అన్నారు. గురువారం జి.కొత్తపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగయ్య, ఉపేందర్, నరేష్, నవీన్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మందుల సామేలుకే ఎమ్మార్పీఎస్ మద్దతు

తుంగతుర్తి : కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మందుల సామేలుకే ఎమ్మార్పీఎస్ మద్దతు ఉంటుందని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో మందుల సామేలు ఎంతో క్రియాశీలకంగా పనిచేశారని తెలిపారు. ప్రజలు స్థానికుడైన, మాదిగ సామాజిక వర్గానికి చెందిన సామేలును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గద్దం ఖాసీం, ఎమ్మార్పీఎస్ తుంగతుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జ్ పాల్వాయి బాలయ్య, కందుకూరి శ్రీను, చెదుపాక గంగరాజు, కొండగడుప్ల శ్రీను, నాగేశ్వర్‌రావు, సాయి, వెంకన్న, వేణు పాల్గొన్నారు.

మణికుమార్‌కు సన్మానం



మణికుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

నాగారం : నాగారం మండల కేంద్రానికి చెందిన దున్నపోతుల మణికుమార్ ఇటీవల రాష్ట్రస్థాయి అండర్ -17 క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థి మణికుమార్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి బాలస్వామి, నియోజకవర్గ ఎన్నికల కమిటీ నాయకులు విజయరామరాజు, నరేష్, శ్రీనివాస్, శేఖర్, నాగార్జున, రమేష్, వెంకన్న, ముత్యాలి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ వైస్‌ఎంపీపీ మృతి



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే అనిరెడ్డి పున్నారెడ్డి కుమారుడు, మాజీ వైస్‌ఎంపీపీ అనిరెడ్డి జనార్దన్‌రెడ్డి (70) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. దీంతో అతడికి డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం తదితరులు నివాళులర్పించారు. మృతుడు జనార్దన్‌రెడ్డి జాజిరెడ్డిగూడెం సర్పంచ్‌గా, వైస్ ఎంపీపీ పనిచేశారు.

బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయం

- మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి జగదీష్ రెడ్డి



చివ్వెంల : సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి



సూర్యాపేట : ప్రచారం చేస్తున్న సునీత

చివ్వెంల : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. విద్యుత్, పథకాలు, తాగు, సాగు నీరు అందించడంలో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పాండ్యానాయక్‌తండా, జగనాతండాలకు చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, ఎంపీపీ ధరావతు కుమారి బాబు నాయక్, జెడ్పీటీసీ భుక్యా సంజీవ్ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే బీఆర్‌ఎస్‌లోకి వలసలు

సూర్యాపేట : అభివృద్ధిని చూసే బీఆర్‌ఎస్‌లోకి వలసలు వస్తున్నారని మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. 28వ వార్డు కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఫిరోజ్ ఖాన్, మసాలా సైదులు, నజీర్, చింతలపాటి శీను, కప్పల సుమన్‌తోపాటు వారి అనుచరులు గురువారం మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మరోవైపు తాళ్లగడ్డ ప్రాంతానికి చెందిన భైరు మహేష్, రాజపురం నాగార్జున గౌడ్, మహేష్ గౌడ్, మక్తవత్ నాగమణి, రాపర్తి చందు, రాపర్తి శ్రవణ్, రాచకొండ శ్రీకాంత్, భైరసాయి, గోపగాని సాయి, వినయ్, సుమన్‌తో పాటు వారి అనుచరులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. 24వ వార్డు బత్తుల జానీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మనోహర్, ఉపేందర్, మనీ, వెంకన్నతో పాటు వారి అనుచరులు కాంగ్రెస్ పార్టీని వీడగా వారికి గులాబీ కండువాలు కప్పి మంత్రి జగదీష్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు.

సూర్యాపేటలో ఊహించని అభివృద్ధి

సూర్యాపేట నియోజకవర్గాన్ని ఎవరూ ఊహించని విధంగా అభివృద్ధి చేసిన నాయకుడు జగదీష్ రెడ్డి అని గుంటకండ్ల సునీత తెలిపారు. సూర్యాపేటలోని 35వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలకు కోరారు. కేసీఆర్ నాయకత్వంలో మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీని నమ్మితే మోసపోతామని, కాంగ్రెస్‌కు ఓటేస్తే గోస పడుతామన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కిషోర్



నూతనకల్ : పార్టీలో చేరుతున్న నాయకులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అడివెంల క్రాస్‌రోడ్డుకు చెందిన వడ్డెర కాలనీవాసులు బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నోముల లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే కిషోర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఆలకుంట్ల చిలకయ్య, బొర్ర శైలేందర్, పెసరి వెంకన్న, బొర్ర రమేష్, బోయిళ్ల తిరుమల్, కలకోట్ల శైలేందర్, బంటు యాదగిరి, లక్ష్మయ్య, విజయ్, లచ్చయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి తెలిపారు. గురువారం టీక్యాతండా, గుగులోతు తండాలకు చెందిన 100మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్యయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, మాజీ జెడ్పీటీసీ గుగులోతు నర్సింగ్‌నాయక్, లావుడ్యా నర్సింహా, బద్దం ప్రశాంత్‌రెడ్డి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభం, విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవం



మాచారంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న భక్తులు



దేవాలయ కమిటీ సభ్యులకు చెక్కు అందజేస్తున్న దాత తూముల భుజంగరావు

పెన్‌పహాడ్ : మాచారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో గురువారం దేవతామూర్తుల విగ్రహాలు, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు, దాతల సహకారంతో ఈ ఆలయాన్ని నిర్మించారు. విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పూజారులు ఇరువంటి వెంకటరమణ, నరేందర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు ఆలయ నిర్మాణానికి రూ.లక్ష చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లక సైదమ్మ, ఎంపీటీసీ నాగు నాయక్, న్యాయవాది గ్రంథి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ పిన్నాని కోటేశ్వర్‌రావు, దాతలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణలో ధర్మ యుద్ధం చేద్దాం

- సూర్యాపేట రోడ్‌షోలో జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్



రోడ్‌షోలో మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్

దురాజ్‌పల్లి : నీళ్లు, నిధులు, నియామకాల సాధనకు ఆవిర్భవించిన పార్టీ తెలంగాణలో అవినీతి పాలన చేస్తోందని, అందుకే ధర్మ యుద్ధం చేసేందుకు బీజేపీతో కలిసి జనసేన పోటీచేస్తోందని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. జిల్లాలో బరిలో ఉన్న బీజేపీ అభ్యర్థులు సూర్యాపేట సంకినేని వెంకటేశ్వరరావు, తుంగతుర్తి కడియం రామచంద్రయ్య, హుజూర్‌నగర్ శ్రీలతరెడ్డి, కోదాడ జనసేన అభ్యర్థి మేకల సతీష్‌ల గెలుపునకు మద్దతుగా సూర్యాపేటలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎరుపు విప్లవానికి, కాషాయం సనాతన ధర్మానికి గుర్తు అని, రెండింటినీ కలిపి కుల మతాలకతీతంగా పాలన చేస్తున్న మోదీకి జనసేన మద్దతు ప్రకటించిందన్నారు. రాష్ట్రంలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలను ఏ పార్టీలూ పట్టించుకోలేదని విమర్శించారు. బీసీలు రాజ్యాధికారం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. బీసీని సీఎం చేస్తామని బీజేపీ ప్రకటించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

నల్లగొండే జనసేన ఆవిర్భావానికి స్ఫూర్తి

2008లో జనసేన పార్టీ స్థాపించడానికి కారణం నల్లగొండ జిల్లానే అని పవన్ కళ్యాణ్ తెలిపారు. 2008లో తమ్ముడు సినిమా విజయోత్సవానికి నల్లగొండ జిల్లాకు వచ్చినప్పుడు ఫ్లోరోసిస్ బాధితులను చూడగానే తన మనస్సు కలచి వేసిందని, వీరికి న్యాయం జరగాలంటే రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. తనపై ప్రభావం చూపింది గద్దర్ మాటలేనని, నీలాంటి వ్యక్తి తెలంగాణ రాజకీయాలకు అవసరమని చెప్పడంతో ఈ రాష్ట్రంలో పోటీలో ఉంటున్నామని చెప్పారు.

ఆర్థికసాయం అందజేత

కోదాడరూరల్ : కాపుగల్లుకు చెందిన చెరుకుపల్లి నర్సింహారావు అనారోగ్యంతో కోదాడలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. శస్త్ర చికిత్సకు డబ్బు అవసరం కావడంతో గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు దొంతగాని అప్పారావు గురువారం బాధితుడికి రూ.10వేల ఆర్థికసాయం చేశారు. ఆపదలో ఉన్నవారికి తనవంతుగా సహాయం చేస్తానని అప్పారావు తెలిపారు.

బీసీ రాజ్యాధికారం బీజేపీతోనే సాధ్యం

- సూర్యాపేట బీజేపీ అభ్యర్థి సంకినేని



పార్టీలో చేరుతున్న వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న సంకినేని వెంకటేశ్వరరావు

దురాజ్‌పల్లి : రాష్ట్రంలో బీసీ రాజ్యాధికారం రావాలంటే అది బీజేపీతోనే సాధ్యమని సూర్యాపేట నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ రోడ్ షో అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశంలో అసమానతలు లేని పాలన ఉండగా.. రాష్ట్రంలో మాత్రం కుటుంబ పాలన కొనసాగుతుందన్నారు. జనాభాలో 60 శాతంగా ఉన్న బీసీలు రాజకీయంగా వెనుకబడకూడదనేది బీజేపీ విధానం అని తెలిపారు. అందుకే జనసేన, ఎమ్మార్పీఎస్‌లు బీజేపీకి మద్దతు తెలిపాయని అన్నారు. బీసీలు కలిసి రావాలని, బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యారెడ్డి, తుంగతుర్తి అభ్యర్థి కడియం రామచంద్రయ్య, హుజూర్‌నగర్ అభ్యర్థి శ్రీలతారెడ్డి, కోదాడ అభ్యర్థి సతీష్‌రెడ్డి, నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు యాతకుల రాజయ్య పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలనకు బీజేపీని గెలిపించాలి

అవినీతి రహిత పాలన కోసం భారతీయ జనతా పార్టీని గెలిపించాలని సూర్యాపేట నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు కోరారు. గురువారం వైఎస్సార్‌టీపీ చివ్వెంల మండల అధ్యక్షుడు మోగ వెంకట్‌రెడ్డి, పట్టణంలోని 8వ వార్డు బీఆర్‌ఎస్ నాయకుడు పిండి లింగారెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 100 మంది గురువారం సంకినేని సమక్షంలో బీజేపీలో చేరారు. అలాగే రాముల తండా గ్రామానికి చెందిన 20 మంది యువకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా సంకినేని మాట్లాడారు. గత పాలకులు సూర్యాపేటను కబ్జాల పేటగా, సిండికేట్ పేటగా మార్చారని అన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లు రెండూ ఒకటే అన్నారు. బీజేపీని గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి సూర్యాపేటకు రైల్వే లైన్ తీసుకువస్తానని హామీ ఇచ్చారు.

అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



ఆత్మకూర్(ఎస్) : పాతర్లపహాడ్ గ్రామంలో ప్రచారం చేస్తున్న న్యాయవాదులు



చివ్వెంల : మున్యానాయక్ తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఆత్మకూరు (ఎస్) : తొమ్మిది సంవత్సరాలుగా సూర్యాపేట నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న జగదీష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీనియర్ న్యాయవాది తల్లమల్ల హసేన్, జీలకర్ర చంద్రమౌళి కోరారు. గురువారం మండల పరిధిలోని పాతర్లపహాడ్, ఇస్తాళపురం, ముక్కుడుదేవులపల్లి గ్రామాల్లోని దళితవాడలో పర్యటించి ప్రచారం చేశారు. తెలంగాణ ప్రభుత్వం దళితుల అభివృద్ధి, సంక్షేమానికి ఎనలేని కృషి చేసిందని, దళిత బంధు పథకాన్ని తీసుకువచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో గోలి సాంబయ్య, దాసరి దేవయ్య, గాజుల నర్సయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి, జెడ్పీటీసీ సంజీవ్ నాయక్, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం

గరిడేపల్లి : కార్తీక మాసం సందర్భంగా కీతవారిగూడెంలోని శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయంలో గురువారం సామూహిక లక్ష కుంకుమార్చన, సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాత సేవ గణపతి పూజ, రుద్రాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కొంగరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కీత శ్రీనివాస్, ఓరుగంటి వెంకటరమణ దంపతులు, పూజారులు రాయప్రోలు రామయ్య శర్మ, భద్రయ్య శర్మ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : పట్టణంలోని విజయదుర్గ మల్లేశ్వరిస్వామి ఆలయంలో గురువారం శ్రీరామ సమేత శ్రీసత్యనారాయణస్వామి దివ్య కల్యాణ మహోత్సవం, సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు. వేడుకల్లో అర్చకుడు మొలుగు శ్రీనివాసశర్మ, చేకూరి కిశోర్, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

మద్దిరాల : తిరుమలగిరిలో శుక్రవారం కాంగ్రెస్ బహిరంగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమర శంఖారావం సభకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా రానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మార్త కృష్ణమూర్తి, బర్పటి ఉపేందర్, తాళ్లపెల్లి సురేష్, పాక అమృతమల్లు, జగన్‌రెడ్డి, బొబ్బిలి వెంకన్న, కుతిబుద్దీన్, భిక్షపతి, ఉపేందర్, లింగయ్య, వెంకటయ్య, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తో లాభం



తిరుమలగిరిలో ప్రచారం చేస్తున్న ఉల్లాస్

తిరుమలగిరి : కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉండటం వల్ల రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని గోవా సౌత్ ఎమ్మెల్యే ఉల్లాస్ అన్నారు. గురువారం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య గెలుపు కోసం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. రాష్ట్రంలో అవినీతిని నిర్మూలించేందుకు బీజేపీ ప్రభుత్వం రావాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై.దీన్‌దయాళ్, హన్మంతు యాదవ్, కె.సోమయ్య, యాకవరెడ్డి, జ్యోతి, సుభాష్‌రెడ్డి, కృష్ణారావు, రాంరెడ్డి, అశోక్, వెంకట్‌రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బస్ షెల్టర్లు లేక ప్రయాణికుల పాట్లు

- రోడ్డు విస్తరణలో బస్ షెల్టర్లను తొలగించిన అధికారులు
- పునర్నిర్మించడంలో తీవ్ర జాప్యం
- వేసవి, వర్షా కాలంలో ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు



గోరెంట్లలో రోడ్డుపై బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

మద్దిరాల : మండలంలోని పలు గ్రామాలకు బస్ షెల్టర్లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో రేణిగుంట నుంచి సిరోంచి వరకు 365 జాతీయ రహదారి నిర్మాణ పనులను చేపట్టారు. ఆ సమయంలో పలు గ్రామాల్లో ఉన్న బస్ షెల్టర్లను తొలగించారు. కానీ మళ్లీ వాటిని పునర్నిర్మించలేదు. దీంతో మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎర్రపహాడ్, పోలుమల్ల, గోరెంట్ల, రెడ్డిగూడెం, రామచంద్రపురం గ్రామాలకు చెందిన ప్రయాణికులు ఎండలకు, వానలకు రోడ్ల పైనే బస్సుల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. దీంతో ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేసి మూడేళ్లకు పైనే కావొస్తున్నా ఇంత వరకు బస్ షెల్టర్లను ఎందుకు ఏర్పాటు చేయడంలేదని సంబంధిత అధికారులను ఆయా గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అయినా ఎలాంటి ప్రయోజనం ఉండడంలేదు. నిలువ నీడ లేక చిన్నారులు, వృద్ధులు బస్సుల కోసం రోడ్లపైనే నిలబడుతున్నారు. అంతే కాకుండా కూర్చోవడానికి కూడా బెంచీలు లేవు. ఇప్పటికైనా అధికారులు స్పందించి 365 జాతీయ రహదారి వెంట ఉన్న గ్రామాల్లో బస్ షెల్టర్లను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

బస్ షెల్టర్లను ఏర్పాటు చేయాలి



బస్ షెల్టర్లు లేకపోవడంతో రోడ్ల వెంబడి నిలడడం ఇబ్బందిగా ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మండలంలోని పలు గ్రామాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు షెల్టర్లను ఏర్పాటు చేయాలి. మౌలిక వసతులు కల్పించి ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి.

– వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చందుపట్ల

వేసవి, వర్షాకాలాల్లో ఇబ్బంది



జాతీయ రహదారి వెంట ఉన్న గ్రామాల్లో బస్ షెల్టర్లు లేకపోవడంతో చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు ప డుతున్నారు. ముఖ్యంగా వేసవి, వర్షాకాలాల్లో చాలా అవస్థలు పడుతున్నారు. చుట్టుపక్కల కనీసం చెట్లు కూడా లేకపోవడంతో ఎండలోనే నిలబడుతున్నారు. ఇప్పటికైనా బస్ షెల్టర్లను ఏర్పాటు చేసి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చాలి.

– కోడి కుమార్‌యాదవ్, గోరెంట్ల

కిషోర్ గెలుపు కోసం బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం



మద్దిరాల : చిన్ననెమిలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు



తిరుమలగిరిలో..



అర్వపల్లి : కుంచమర్తిలో..



నాగారం : డి.కొత్తపల్లిలో..



తుంగతుర్తి : కొత్తగూడెంలో..

మద్దిరాల : బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల అధికార ప్రతినిధి రావుల వెంకన్న అన్నారు. గురువారం మండల పరిధిలోని గ్రామాల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ సూరారపు గౌతమిరాజు, సూరినేని తిరుమల్‌రావు, ఎంపీటీసీ అవిలయ్య, కోఆప్షన్ మెంబర్ సాహెబ్‌హుషణ్, రావుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుడు బత్తుల శ్రీధర్ కోరారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో ని 4వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రాజు, యాకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. గురువారం కుంచమర్తిలో ఎంపీపీ, అర్వపల్లిలో జెడ్పీటీసీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే కాసర్లపహాడ్‌లో బొద్దు రామలింగయ్యయాదవ్, జాజిరెడ్డిగూడెంలో మొరిశెట్టి ఉపేందర్, తిమ్మాపురంలో వైస్ ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గౌడ్, కొమ్మాలలో పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, బొల్లంపల్లిలో సర్పంచ్ దానం సుజాతయాదగిరి ప్రచారం చేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు ఉగ్గం ఉపేంద్రలింగరాజు, కుంభం ఉషారాణినాగరాజు, జ్యోతిరాణి, వెంకటమ్మ, యల్లంరాజు, గౌసుద్దీన్, శ్రీను, రాజు, గురువయ్య, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నాగారం : తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి కిషోర్‌ను గెలిపించాలని కోరుతూ బుధవారం డి.కొత్తపల్లి, ఫణిగిరి, ఈటూరు తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు యారాల నర్సింహారెడ్డి, సంపెట అశోక్, రవి, ఎర్ర యాదగిరి, ఎర్ర నరేష్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల పరిధిలోని కొత్తగూడెంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఒంటెల కృష్ణ, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, సింహాద్రి, కర్ణాకర్, పాపయ్య, మహేష్, నాగరాజు, మల్లయ్య, వేణు, మల్సూర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

తిరుమలగిరి : అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ కోరారు. మాలిపురం గ్రామానికి చెందిన పలువురు నాయకులు శుక్రవారం ఆయన సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలకుర్తి రాజయ్య, తిరుమని యాదగిరి, అశోక్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, సుధాకర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అడివెంల గ్రామానికి చెందిన పలువురు నాయకులు గురువారం సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థి ఆర్డీఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బీరవోలు లక్ష్మారెడ్డి, కొమ్మనబోయిన వెంకన్న, బోళ్ల వెంకన్న, మేడెబోయిన యాదయ్య, మేడెబోయిన సైదులు, మేడెబోయిన యాదయ్య, నాయకులు, తదితరులు ఉన్నారు.

మృతుడికి నివాళి

అర్వపల్లి : మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కంచర్ల పెద్దబ్రహ్మాచారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం తదితరులు గురువారం అతడికి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఇంటి వద్దనే ఓటు

తిరుమలగిరి: 80ఏళ్లకు పైబడిన వృద్ధులకు ఎన్నికల అధికారులు గురువారం ఇంటి వద్దనే ఓటు వేయించారు. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో 15 మంది ఓటు వేశారు. ఈ కా ర్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సందీప్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



ఇంటి వద్ద ఓటు వేయిస్తున్న ఎన్నికల సిబ్బంది